# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పని చేయాలి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు



**నరసరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైనవారికి గ్రామాలలో అందించాలన్నారు. వచ్చే వేసవికాలంలో ఎక్కడా త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం వస్తున్న నీటితో చెరువులు, కుంటలను నింపుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రామాల అభివృద్ధిని ప్రత్యేకంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి డ్రైన్లు, రోడ్లు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు చేయూతను ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులతో పాటు జెడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు, వేధింపులకు కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాలి : మాజీమంత్రి అంబటి, గోపిరెడ్డి

**నరసరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం



పెడుతున్న అక్రమ కేసులకు భవిష్యత్తులో ఆ పార్టీల నాయకులు, పోలీస్ అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని మాజీమంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక సబ్‌జైల్‌లోని సోషల్ మీడియా కార్యకర్తలను వారు పరామర్శించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ చిలకలూరిపేటకు చెందిన సుధారాణి, వారి భర్త వెంకటరెడ్డి, నకరికల్లుకు చెందిన పి.రాజశేఖర్‌రెడ్డిలను జైల్లో పరామర్శించినట్లు తెలిపారు. ఒక్కొక్కరిపై 15-18 కేసులు అక్రమంగా పెట్టారన్నారు. వివిధ జిల్లాలలో స్టేషన్‌లకు తిప్పుతూ కాళ్లు, చేతులపై విపరీతంగా కొట్టారన్నారు. రాజ్యాంగం అమలు పరిస్థితి రాష్ట్రంలో హాస్యాస్పదంగా మారిందన్నారు. కనీసం చెప్పులు కూడా లేకుండా మహిళలను దారుణంగా హింసిస్తున్నారని వారు అన్నారు. చరిత్రలో ఇటువంటి రాక్షసపాలన ఎన్నడూ నిలబడలేదన్నారు. తెలుగుదేశం ఇప్పటికీ ప్రతి రోజూ వైకాపా అధినేత వై.ఎస్.జగన్ కుటుంబంపై, మాజీమంత్రులపై ఇష్టారాజ్యంగా అసభ్యపోస్టులు పెడుతున్నా పట్టించుకోలేద న్నారు. రాష్ట్రంలో కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని, ఇది కలకాలం నిలువబోదన్నారు. జెమిలి ఎన్నికలు నిజమే అయితే అతి కొద్ది నెలల్లోనే ప్రజలు కూటమికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మాజీమంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పార్టీ నాయకులు భవనం రాఘవరెడ్డి, పడాల శివారెడ్డి తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన ప్రాజెక్ట్ డ్వామా పిడి

**నకరికల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త :** నకరికల్లు మండలంలోని దేచవరం గ్రామ పంచాయితీ పరిధిలోని అమృతసరోవర్ ట్యాంక్‌లో అధికారులు మంగళవారం రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల



అభివృద్ధి అధికారి కాశయ్య, జిల్లా డ్వామా పి.డి. లింగమూర్తి, ఏపిఓ సుందరరావు, ఉపాధిహామీ సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి రచించారని తెలిపారు. వారి ఆశయసాధన ముఖ్యమని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కొల్లూరు, నవంబరు 26 (ప్రభాతవార్త) :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు ఎంపీడీవో నరసింహారావు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15లోపు రబీ పంటల బీమా చేయించుకోవాలి

**అమృతలూరు, నవంబర్ 26, ప్రభాత వార్త:** రైతులు రబీ పంటల బీమాను డిసెంబర్ 15వ తేది



లోపు చేయించుకోవాలని బాపట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.లక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని అమృతలూరు, ఇంటూరు, తురుమెళ్ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో బాపట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.లక్ష్మి అపరాల్లో మేలురకం విత్తనాలు, విత్తన శుద్ధి గురించి వివరించారు. ఎఓ వి.లోకేశ్వరి మాట్లాడుతూ ఎకరాకు మినుము పైరుకు రూ.60లు, పెసరకు రూ.36లు, జొన్నకు రూ.38లు, మొక్కజొన్నకు రూ.105 లు చెల్లించి మీ సేవా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రైతు ఆధార్ నంబర్, పొలం సాగు విస్తీర్ణం, పైరు వివరాలను తెలియజేసి పంటల బీమా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అనంతరం తక్కువ కాలపరిమితి మిను రకం విబిఎన్-8 విత్తనాల మినికిట్లను రైతులకు పంపిణీ చేశారు. పంట చివరిలో వచ్చే బెట్టను ఈ రకం తట్టుకుంటుందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఓ ఐ.శ్రీకాంత్, విఏఏలు భార్గవి, మణికంత కుమార్, భాస్కర్ రైతులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం



**నూజెండ్ల, నవంబర్26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లుతో మండల తహశీల్ధార్ రమేష్‌కుమార్ సమావేశం నిర్వహించారు. రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడినట్లయితే చర్యలు తీసుకుకుంటామని తహశీల్ధార్ హెచ్చరించారు. లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు.

# అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తే చర్యలు తీసుకుంటాం

## -ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాసరావు



**వినుకొండ, నవంబర్26, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకు ంటామని ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని చాట్రగడ్డపాడులో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు వినీలా, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి : సూర్యకుమారి

**నరసరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను



పక్కాగా నిర్వహించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 18 సంవత్సరాలు దాటిన యువతను ఓటర్లుగా చేర్పించడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే సవరించాలని అబ్జర్వర్ సూర్యకుమారి సూచించారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా ఓటర్ల జాబితాకు సంబంధించి వివరాలు తెలిపారు. అక్టోబర్ 29 నాటికి జిల్లాలో 17,35,365 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పురుషులు 8,46,793, మహిళలు 8,88,385 మంది, 187 మంది ఇతరులు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 1932 పోలింగ్‌స్టేషన్లు ఉన్నట్లు తెలియజేశారు. డిసెంబర్ 24 నాటికి అభ్యంతరాలను పరిష్కరించడం జరిగినట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే మక్కెన ఆధ్వర్యంలో దీక్షాస్వాములకు సద్ది వితరణ

**వినుకొండ, నవంబర్26, ప్రభాతవార్త:** తెదేపా నాయకులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మనుమ రాలు ప్రవీణ పుట్టిన రోజు పురస్కరించుకొని స్థానిక మార్కాపురం రోడ్డు లోని అయ్యప్పస్వామి ఆల యంలో మక్కెన దంప తులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయ్యప్ప దీక్షా స్వాములకు సద్ది వితరణ చేశారు. ఈ సందర్భంగా మక్కెనను శాలువాతో ఘనంగా సత్కరించారు. మక్కెన మాట్లాడుతూ కఠినమైన నియమ,నిష్ఠలతో కొనసాగే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందన్నారు. మాల ధరించిన స్వాములకు అయ్యప్పస్వామి ఆశీసు ్సలు మెండుగా ఉండాలని కోరుకున్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆశించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గుడివాడ గుర్నాధం, పలువురు నాయకులు, మక్కెన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు రాజ్యాంగం పట్ల మక్కువ పెంచుకోవాలి

## -అర్బన్ సిఐ కేశన రవికిరణ్ - మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు భారత రాజ్యాంగం



గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్బన్ సిఐ కేశన రవికిరణ్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జైభీం సమూహం ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ జైభీం సమూహం భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించేందుకు వారు చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థు లకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జైభీం సమూహం సభ్యులు వేముల నిరీక్షణరాజు, యడ్ల వందనం, పెరికల లక్ష్మీ శ్రీనివాస్, గుమ్మడి రోశయ్య, మెరిగల సతీష్, గుమ్మడి సుబ్బయ్య, అక్కిదాసు జాషువా, యాసిన్‌బాబా, యందేటి వెంకట సుబ్బయ్య, అంబటి మురళీకృష్ణ, ఆకుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గార్డ్స్ ఆధ్వర్యంలో శాఖాగ్రంథాలయంలో జాతీయ న్యాయ దినోత్సవం

**చిలకలూరిపేట, నవంబర్26, ప్రభాతవార్త:** పట్టణంలోని శాఖ గ్రంధాలయంలో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ నాయ దినోత్సవ కారక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ పివి సుబ్బారావు




మాట్లాడుతూ రాజ్యాంగం ముసాయిదా కాపీలను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రభుత్వానికి అందచేసిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా వ్యవహరిస్తారని తెలిపారు. అనంతరం గార్డ్స్ సొసైటీ సభ్యులు, మాజీ ఎజిపి, సీనియర్ న్యాయవాది చిట్టిబాబు తదితరులు తెలుగు, ఇంగ్లీష్ బాషలలో వ్రాసిన రాజ్యాంగం పుస్తకాలను గ్రంధాలయానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, గేరా యాకోబు, పొనుగుబాటి బుల్లిబాబు, నలమాల దానయ్య, వి చంద్రం, జె బుల్లిబాబు, న్యాయవాదులు ఇనగంటి శివ నాగరాజు, గుంజి శివరామకృష్ణ, జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు టి ప్రతాపరెడ్డి, దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## -వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, నవంబర్ 26, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సూచించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో భారత రాజ్యాంగం పొందుపరచిన విధంగానే పాలన సాగు తుందన్నారు. అదేవిధంగా హక్కులు బాధ్యతలు కూడా అందులో పొందుపరచిన విధంగానే జరుగుత్నుట్లు చెప్పారు. అంబేద్కర్ లాంటి మహనీయులను జాతి యావత్తు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ మహమ్మద్(మాము), షేక్ నాజర్, యందేటి వెంకటసుబ్బయ్య, వట్టిప్రోలు రంగారావు, దేవరకొండ గోపి, ముక్కాల విజయబాబు, మూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.



# డిబిఎఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**దుర్గి, నవంబర్ 26, ప్రభాతవార్త :** దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్మవరంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజా ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 1949 నవంబర్ 26న తేదీన ఆమోదించిన భారత ప్రభుత్వ రాజా ్యంగం అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో సర్వహక్కులను కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని డిబిఎఫ్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదన్‌రావు కార్యక్రమంలో పల్నాడు జిల్లా మహిళా కన్వీనర్ తిప్పాబత్తుల రాణి, వెంకటకృష్ణమ్మ, కూడల రామ్ములమ్మ, వెంకటలక్ష్మీ, కోటమ్మ, విజయరాజు, సుశీల తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.యం కోటేశ్వరమ్మ రాజా ంగం ద్వారా భారత పౌరులకు కల్పించిన హక్కులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావు, హనుమంతరావు, శివానంద, అనంతరామయ్య, రమేష్, సలీమ్, రవీ ంద్రబాబు, ప్రసాద్, చక్రపాణి, కృష్ణయ్య, అబ్బాస్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా సాంఘికశాస్త్ర దినోత్సవం



**దుర్గి, నవంబర్ 26, ప్రభాతవార్త :** దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాంఘికశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంఘికశాస్త్ర ప్రాజెక్టు ప్రదర్శనను దుర్గి మండల విద్యాశాఖాధికారి బెంజిమెన్, ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మలు ప్రారంభించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందచేశారు. ఉత్తమ ప్రాజెక్టు చేసిన విదా ్యర్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు విజయరాణి, రమాదేవి, ఉపాధ్యాయులు అనంతరామయ్య, రమేష్, హనుమంతరావు, మల్లిఖార్జునరావు, శివానంద్, రవీంద్రబాబు, కృష్ణయ్య, అబ్బాస్, చక్రపాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాల, బాలికలకు లింగ వివక్షతపై అవగాహన

**యడ్లపాడు, నవంబర్ 26, ప్రభాతవార్త :** జెండర్ క్యాంపైన్ లో భాగంగా యడ్లపాడు



గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల, బాలికలకు లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అలాగే జెండర్ ప్రతిజ్ఞ చేయించటం, బాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరించటం జరిగింది. పిల్లల అక్రమ రవాణ, లైంగిక వేదింపులు గురించి మరియు పిల్లల రక్షణ చట్టంగురించి తెలియజేసారు. కార ్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జెండర్ డిపిఎమ్ మరియు ఎపిఎమ్ డిబి ప్రియదర్శిని, కె రవీంద్రకుమార్, సిసిబి పేరమ్మ, వివోలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

## -డిప్యూటీ తహశీల్దార్ కుంచకర రాజా రమేష్ మోహన్

**పొన్నూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి భారతదేశానికి చక్కటి రాజ్యాంగాన్ని అందించారని, దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహశీల్దార్ కార్యాలయ సూపరిం టెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో కెల్లా అతి పెద్ద రాజ్యాంగం మనదేనన్నారు. దేశంలో పాలన అంతా రాజ్యాంగ బద్దంగా జరుగుతుందన్నారు. ఇంతటి గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## -వ్యవసాయ సహాయ సంచాలకురాలు రామకోటేశ్వరి

**పొన్నూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:** రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రతి రైతు సేవా



కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామ కోటేశ్వరి అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం ధాన్యం కొనుగోలు చేశారు. ఈ కేంద్రం ద్వారా రైతుల వద్ద నుంచి ఎంటియు 1224రకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. తేమశాతం 17ఉండి, ప్రభుత్వం నిర్ధేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని క్వింటా రూ.2320కి, 75కిలోల బస్తా అయితే రూ.1740కి ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతుకు ఇష్టమైన దగ్గర్లో ఉన్న రైస్ మిల్లుకు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నడుస్తున్న ట్రాక్టర్ ద్వారా పంపించడం జరుగు తుందన్నారు. గోనె సంచులు, హమాలీ చార్జీలు, రవాణా చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. జిల్లా రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు మాట్లాడుతూ రైతులు తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య, ఎజెన్సీ ఇన్‌చార్జిలు జి.రవిబాబు, గ్రామ రెవెన్యూ అధికారి కరిముల్లా, రైతులు పాల్గొన్నారు.

# షేక్ మహమ్మద్ అప్సాన్‌ను అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, నవంబర్26, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ముల్లా కరిముల్లా కుమారుడు షేక్ మహమ్మద్ అప్సాన్ ఇటీవల విజయవాడ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 7వ స్కే మార్సియల్ ఆర్ట్స్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి సాధించారు. జనవరి 25నుండి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరఖాండ్‌లో నిర్వహించే 38వ నేషనల్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. మంగళవారం షేక్ అప్సాన్ మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అప్సాన్‌ను ప్రత్తిపాటి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారి కళ్యాణ మహోత్సవం



**శావల్యాపురం, నవంబర్26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన శావల్యాపురం నందు గల కనకదుర్గ ఆలయంలో అమ్మవారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మక్కెనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుడివాడ గుర్నాథం, రెడ్డి వెంకటరత్నం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వ నమోదులో వినుకొండ రికార్డు

**వినుకొండ, నవంబర్26, ప్రభాతవార్త:** తెలుగుదేశం సభ్యత్వ నమోదులో వినుకొండ నియోజకవర్గం 8వ స్థానంలో నిలిచింది. అతి తక్కువ సమయంలోనే 50వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు నియోజవకర్గంలోని ఐదు మండలాల్లో ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపడుతున్నారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను సభ ్యత్వ నమోదులో 50వేలు దాటిన నియోజకవర్గాలు 8 ఉండగా అందులో వినుకొండకు స్థానం దక్కింది. తమ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తున్నారంటూ ఎమ్మెల్యే జీ.వీ కితాబిచ్చి అభినందించారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మంత్రి లోకేష్‌ను కోరిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గానికి పెద్దఎత్తున నిధులు కేటాయించాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంత్రి నారా లోకేష్‌ను కోరారు. మంగళవారం ఐటి, మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అభివృద్ధి గురించి పలు అంశాలపై ప్రత్తిపాటి మంత్రి నారా లోకేష్‌తో చర్చించారు. కొండవీడు కోటను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు, కొండవీడు కోటను జాతీయ రహదారికి కలిపే ప్రత్యేక బైపాస్‌ను నిర్మించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో నూతనంగా పాఠశాలలకు సంబంధించి పలు పాఠశాలల భవనాలు, తరగతి గదులు, ప్రహరి గోడల నిర్మాణం, మరమ్మత్తులు, మౌళిక సదుపాయాల కల్పనకు, అదేవిధంగా ముస్లిం మైనారిటి బాలికల వసతి గృహాలకు



నిధులు, పట్టణ వాసుల దాహార్తిని తీర్చేందుకు అమృత్ పథకం అమలుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని, టిడ్కో గృహ సముదాయ ప్రాంతంలో మౌళిక సదుపాయాల కొరకు నిధులు మంజూరు చేయాలని, పురపాలక సంఘం అభివృద్ధికి, పట్టణాభివృద్ధికి సహకరించాలని మంత్రి నారా లోకేష్‌ను ప్రత్తిపాటి కోరారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రతిపాదించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ పేట నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు.

## సిఎం సహాయనిధితో పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి భరోసా : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసాగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం మొత్తం నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి రూ.10,62,294ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అరవింద్‌బాబు అందించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చినమాటకు కట్టుబడే పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందించే నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు, కుల,మతాలకు అతీతంగా సిఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులు మాట్లాడుతూ తమను ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజ చైతన్యానికి కృషి చేయాలి

### -సీనియర్ న్యాయవాది జీఎస్ రాయెల్

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖ సీనియర్ న్యాయవాది జీఎస్ రాయెల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ బాధ్యతలను, హక్కులను పొందుపరిచిందన్నారు.




విద్యార్థులు భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని హక్కులను, బాధ్యతలను తెలుసుకొని సమాజాన్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజా ్యంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత కూడా నేటి యువతపై ఉందన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి అధ్యక్షత వహించారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు జి.సాంబయ్య, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్యాపకులు డి.మల్లేశ్వరరావు, జె.రూయిదాస్, కె.చిత్తరంజన్, ఎ.మహేష్, కె.శ్రీనివాసరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో చెట్లు తొలగించరూ!

**కారంపూడి, నవంబరు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో స్మశానవాటికలో చెట్లు భారీగా పెరిగి అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నామని స్మశానవాటికను బాగు చేయాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ మండల నాయకుడు మైలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముళ్లచెట్లను తొలగించడంతోపాటు, బోరు వేయించాలని, స్మశానవాటిక చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని పంచాయతీ కార్యదర్శి రామరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు, గ్రామప్రజలు ఉన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**కారంపూడి, నవంబరు 26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత రాజ్యాంగ అమలు ఉత్సవాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి రాజ్యాంగ పీఠిక, హక్కులు, విధులను గురించి వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రాజేష్‌నాయక్, టైపిస్టు రాజారత్నం, మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, ఏపీఓ కోటిరెడ్డి, వెలుగు సీసీ మల్లేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది హరి, జానీబాష, కార్యాలయ సిబ్బంది హనుమాన్‌నాయక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి

**గుంటూరు విద్య, నవంబర్ 26, ప్రభాతవార్త :** పెరిగిన జనాభాకు అణుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని ఎసీ ్సలకు 25శాతం, ఎస్టీలకు 10శాతం, బిసిలకు 37శాతం రిజర్వేషన్లు పెంచాలని ప్రముఖ సామాజికవేత్త, జాతీయ దళిత నాయకులు డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌చేశారు. స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో మూడు జిల్లాలనుంచి వచ్చిన మాల, మాదిగ, మహిళలు, యువకులు, అంబేడ్కర్ యువజన సంఘాలు పెద్దఎత్తున రిజర్వేషను ్ల పెంచాలంటూ, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, దళిత యూనివర్సిటీ మంజూరు చేయాలని పెద్దపెట్టున నినాదాలుచేశారు. ర్యాలీ జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్నాక డాక్టర్‌గోళ్ళమూడి ప్రసంగించారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం జస్టిస్ బాలకృష్ణన్ కమీషన్‌ను సంతకాలతోపెద్ద ఎత్తున కలిసేందుకు దళితులు కరుణ రావాలని భీమ్‌సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం, చిన్న డేవిడ్ విలియమ్స్, రాయపూడి మరియదాసులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో 3జిల్లాలు (బాపట్ల, గుంటూరు, పల్నాడు) నుండి వేల సంఖ్యలో మాల మాదిగ మహిళలు, యువకుల పాల్గొన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీకి 7డిమాండ్లపై వినతిపత్రం అందించారు. కలెక్టర్‌ను కలసిన వారిలో నేలపూడి దాసు, పిల్లి సాగర్, బురదగుంట వెంకటరావు తదితరులు ఉన్నారు.



## రాజ్యాంగాన్ని పక్కాగా అమలు చేయాలి

### -ఎంపిపి భవనం పద్మలీల

**పొన్నూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని పక్కాగా అమలయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యా లయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపిపి పద్మలీల మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో విస్తృతమైన అధికారాలు, పౌరుల విధులు, బాధ్యతలు ఇంకా అనేకమైన విషయాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బంది చేత ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ మల్లికార్జునరావు, కార్యాలయ సూపరింటెండెంట్ నారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు.




## కార్యకర్తల మనోధైర్యం సమిష్టికృషి రేపటి విజయానికి సోపానం

### -మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, నవంబరు 26 (ప్రభాతవార్త) :** కార్యకర్తలు మనోధైర్యం సమిష్టి కృషి రేపటి విజయానికి సోపానమని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఎన్నికల కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మారీసు పేటలోని పెండేల వారి కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆలపాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు ఉన్నంతకాలం, పార్టీ మనుగడకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి క్షేత్రస్థాయి నుంచి పార్టీ శ్రేణులు చేసిన కృషి ఎనలేనిదని, వారందరి కృషి, పట్టుదలతోనే, తనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం లభించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపధ్యంలో పార్టీ శ్రేణులు ఎక్కడ అధైర్య పడకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో నియోజకవర్గం లో ఓటర్ నమోదు ప్రక్రియను విజయ వంతంగా నమోదు చేస్తున్న పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. తనపై చూపుతున్న అభిమానానికి పార్టీ శ్రేణులకు తాను ఎల్లపుడూ రుణపడి ఉంటారని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నా రు. ఈ కార్యక్రమలో పలువురు స్దానిక నేతలు ఆలపాటి విజయం లక్ష్యంగా ఓ నిర్ధిష్ట మైన కార్యాచరణతో ముందుకు వెళ్ళాలన్నారు. అనంతరం స్థానిక నాయకులు రేపల్లె సుభాని, కరిముల్లా, సాదిక్, నాగూర్‌లు రాజేంద్రప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వారిని ఆలపాటి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, నాయకులు ఖుద్దూస్, పెండ్యాల వెంకట్రావు, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ మంగమూరి హరిప్రసాద్, పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులు భీమవరపు చిన్నకోటిరెడ్డి, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, పలువురు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ప్రత్యేక అహ్వానం

**చిలకలూరిపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నేడు దేగల ప్రభాకర్ ప్రమాణస్వీకారం చేస్తున్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని ప్రత్తిపాటి నివాసానికి వచ్చి మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన ప్రమాణస్వీ కారోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరు కావలసినదిగా ప్రత్తిపాటిని ఆయన ఆహ్వానించారు. .అనంతరం ప్రత్తిపాటి దేగల ప్రభాకర్‌ను ఘనంగా దుశ్శాలువతో సత్కరించారు.



## పేటసన్నెగండ్లలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

**కారంపూడి, నవంబరు 26 ప్రభాతవార్త:** ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పేటసన్నెగండ్ల బాలచంద్రనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని, బహిరంగ మల విసర్జనకు వెళ్లకూడదన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 వేలు సహాయం అందిస్తుందన్నారు. దీనికోసం గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. అంతేకాకుండా చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిలువకుండా చూసుకోవాలన్నారు. తినేముందు చేతులను శుభ్రపరచుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ మన మరుగుదొడ్డి- మన గౌరవం నినాదంతో 100 శాతం ఓడీఎఫ్ ప్లస్‌కి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవరావు, ఉపాధ్యాయులు శివశంకర్, శ్రీరాములు, విజయలక్ష్మి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలో నిజాంపట్నం మండల ఉపాధ్యాయులు

**నిజాంపట్నం, నవంబరు 26, ప్రభాతవార్తః** యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా మండలంలోని శారదానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున జడ వినయ్‌కుమార్, గోకర్ణమఠం ఎంపియుపిఎస్‌లో పనిచేస్తున్న చుక్కా బాపయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు. వినయ్‌కుమార్, బాపయ్యలను మండల శాఖ అధ్యక్షప్రధానకార్యదర్శులు శ్రీనివాసరావు, ఎండి హుస్సేన్‌లు, గౌరవాధ్యక్షుడు గణేష్‌రావు, సహాధ్యక్షుడు నాగరాజు, జిల్లా కౌన్సిలర్లు రాజేష్, హరిబాబులు అభినందించారు.



## విద్యార్థులు సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**నిజాంపట్నం, నవంబరు 26, ప్రభాతవార్తః** విద్యార్థులు సైబర్‌నేరాలపట్ల అవగాహన కలిగిఉండాలని నిజాంపట్నం ఎస్ఐ కె తిరుపతిరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌సి గురుకుల పాఠశాల, కళాశాలలోని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు సైబర్‌నేరాలపట్ల, ఈవ్‌టీజింగ్, హెల్మెట్ యొక్క ప్రధాన్యతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తోటి విద్యార్థులను ఇబ్బంది పెట్టే పనులు చేయరాదని, హెల్మెట్‌లేకుండా వాహనాలను నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సెల్‌ఫోన్ ఎంతవరకు ఉపయోగించాలో అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## 400 లీటర్ల బెల్లంఊట ధ్వంసం

**నిజాంపట్నం, నవంబరు 26, ప్రభాతవార్తః** నాటుసారా తయారు చేసేందుకు నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నగరం సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయితీ అదవల గ్రామానికి దక్షిణాన అడవులలో దాడులు చేశామన్నారు. నాటుసారా కాసేందుకు నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లంఊట కనుగొని ధ్వంసంచేశామన్నారు. నాటుసారా బట్టీని ధ్వంసం చేశామని నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. ఈ దాడులలో సిబ్బంది పాల్గొన్నారు.



## బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** విద్యార్థులలో నైపుణ్యాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం రామకృష్ణాపురం బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సైన్స్



ఎగ్జిబిషన్‌లో విజేతలకు బహుమతులను కన్నా లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, క్రీడలు అన్నింటిలోనూ విద్యార్థులు ముందంజలో ఉండాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. గత ప్రభుత్వంలో రంగులు, పేర్లు, పబ్లిసిటీ పిచ్చితో విద్యను భ్రష్టు పట్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్దిరాల గంగాధర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త : పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మంగళవారం నాయకులు మద్దిరాల గంగాధర్‌ను ఘనంగా సత్కరించారు. ఏపి నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా ఆయనకు సిఎం చంద్రబాబు అవకాశం కల్పించడం సంతోషమన్నారు. బిసి సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. తెలుగుదేశంపార్టీలో కష్టపడి పని చేసే బిసిలకు సిఎం చంద్రబాబునాయుడు సముచిత స్థానం కల్పిస్తారని గంగాధర్‌కు పదవి రావడం నిరూపించిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలియజేశారు.



## రాజ్యాంగ ఆమోద దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నా రు. స్థానిక పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత అంబేద్కరు ్కే దక్కుతుందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతుందన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ రూపకర్తలకు శిరసా మనసా ప్రణాయం

### -వజ్రాల రామలింగాచారి

**తెనాలి, నవంబరు 26 (ప్రభాతవార్త) :** సత్యము వ్యవస్దాపకులు వజ్రాల రామలించారి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ ఆశ్రమంలో మహనీయు లను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళి అర్పించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ సారధ్యంలో ఎంతో మంది మేధావుల కృషి ఫలితంగా రూపొందించిన రాజ్యాంగం ద్వారా అహింస ఆయుధాలుగా మహాత్మాగాంధీ నాయ కత్వంలో సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్ధం పరమార్ధం చేకూరే విధంగా ప్రజాస్వామ్య భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగ ఆచరణలోకి తెచ్చుకొని 75సంవత్సరాలుగా కొనసాగించు కోవడం, రాజ్యాంగం పట్ల మనకున్న గౌరవానికి నిదర్శనమని మహాత్మా సేవా శాంతి ఆశ్రమం స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాలకు చేరుపోతు న్నాయి అన్న భావనను రామలింగాచారి వ్యక్తం చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశ్రమ వృద్దులకు భారత రాజ్యాంగం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వామి రాఘవయ్యశాస్త్రి, ఆశ్రమ పర్యవేక్షకులు కోటేశ్వరరావు, తదితర వృద్దులు పాల్గొన్నారు.



## నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవాలి

### -ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనిరాజు

గురజాల, నవంబరు 26 ప్రభాతవార్తః వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు మోదీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు గనిరాజు అన్నారు. మంగళవారం పట్టణం లోని ఆర్డీవో కార్యాలయం వద్ద రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గనిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీను, కత్తి జ్ఞానమ్మ, వెంకాయమ్మ, ఆదెమ్మ, యలమంద, వెంకటేశ్వర్లు, రాముడు తదితరులు పాల్గొన్నారు.




## కన్నుల పండుగగా 108 శివలింగాలకు అభిషేకాలు

**కొల్లిపర, నవంబరు 26 (ప్రభాతవార్త) :** మండల కేంద్రం కొల్లిపరలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత జనార్దనస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ అర్చకులు జగన్నాధాచార్యులు, పోగుల రామలింగేశ్వరశర్మ, రమణశర్మ, వీరభద్రయ్య, దీపక్‌లు స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించి మహిళలు చేత అఖండ దీపారాధన, తులసీ దళం వంటి పూజలు చేయించారు. అనంతరం పండితులు కుటుంబరావు, జగన్నాధాచార్యులు, పుట్టమట్టితో తయారు చేయించిన 108శివలింగాలకు, మహిళల చేత పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాధా చార్యులు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ భగవంతుడిని భక్తితో పూజించినప్పుడే మోక్షం దక్కుతుందన్నారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.



## ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరించాలి

**నిజాంపట్నం, నవంబరు 26, ప్రభాతవార్తః** దేశంలో నివశిస్తున్న ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరించాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ అన్నారు. మంగళవారం రాజ్యాంగ



ఆమోద దినోత్సవం సందర్భంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో నివశిస్తున్న ప్రజలు తమను తాము ఎలా పరిపాలించుకోవాలో రాజ్యాంగం నిర్దేశిస్తుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలోని రాజ్యాంగ రచనా కమిటి ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రచించిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

### -పల్నాడుజిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**గురజాల, నవంబర 26 ప్రభాతవార్తః** గురజాల డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములు పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనువైనవని, ఆ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆయన రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు



మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. భూ సంబంధిత విషయాల్లో అవకతవకలకు పాల్పడవద్దన్నారు. రెవెన్యూ సంబంధిత విషయాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా అందిస్తున్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా కాకుండా నిరోధించాలన్నారు. రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. డివిజన్ పరిధిలోని గుత్తికొండ బిలం, దైద వంటి క్షేత్రాలను పర్యాటకంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. నాగార్జున సాగర్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావ్య పంజాబీ దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,నవంబర్26,ప్రభాతవార్త:** మండల కేంద్రమైప నాదెండ్లలో మునమ శ్రీనివాసరావు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రావ్య పంజాబీ దాబాను మంగళవారం మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ,మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అమీన్‌సాహెబ్‌పాలెంలో తెదేపా సభ్యత్వ నమోదు

**నాదెండ్ల,నవంబర్26,ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెంలో మంగళవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం నాగపూర్ణచంద్రరావు మాట్లాడుతూ మంత్రి



లోకేష్‌బాబు నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడం వల్ల పలు ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. సభ్యత్వం తీసుకున్నవారు దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై చనిపోతే వారి కుటుంబానికి రూ 5లక్షల ప్రమాదభీమా వస్తుందని, తదితర ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు.

## చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం

**చిలకలూరిపేటరూరల్,నవంబర్26,ప్రభాతవార్త:** రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మద్దిరాల గ్రామంలో గల జవహర్ నవోదయ విద్యాలయంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రోటరి3150 బేసిక్ ఎడ్యుకేషన్, లిటరసీ జోనల్ ఛైర్మన్ రొటేరియన్ తోటకూర వెంకటనారాయణ మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆధ్వర్యంలో వ్రాసుకున్నామని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని తెలియచేశారు. సభాధ్యక్షులు ప్రిన్సిపల్ నరసింహారావు. క్లబ్ ఆధ్యక్షుడు ఆళ్ల వేమనరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి సాంఘీక,ఆర్ధిక న్యాయం,సమాన అవకాశాలు వాక్‌స్వాతంత్ర్యం,స్వేచ్ఛ సమన్యాయం రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ ఉప్పుటూరి ప్రసాద్, ట్రైనర్ రొటేరియన్ గళ్ళా సాంబశివరావు, విద్యార్ధిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## ఏయంజి పాఠశాలలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం

**చిలకలూరిపేట,నవంబర్26,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఏయంజి పాఠశాలలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్ చంద్రకళ మాట్లాడుతూ




ఎపిఎస్‌ఎస్‌టిఎఫ్ సభ్యులను అభినందించారు. బడి బయట ఉన్న విద్యార్దులను బడిలో కొనసాగేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె కోరారు. ఉప విద్యాశాఖాధికారి కె వేణుగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాబోయే సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా స్ధాయిలో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్ధిని, విద్యార్దులకు క్విజ్ మరియు వకృత్తపు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బి రామకోటేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారిణి కె లక్ష్మీ, యడ్లపాడు విద్యాశాఖాధికారిణి ఎన్ అరుణకుమారి,గణపవరం ప్రధానోపాధ్యాయుడు ఐ కృష్ణానాయక్, ఏయంజి హైస్కూల్ హెచ్‌యం కె కృపాదానం,ఎపిఎస్‌ఎస్‌టిఎఫ్ నియోజకవర్గ నాయకులు, మరియు సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చైతన్య టెక్నో స్కూల్‌లో డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణ పై అవగాహన

**చిలకలూరిపేటటౌన్,నవంబర్26,ప్రభాతవార్త:** పట్టణంలోని చైతన్య టెక్నో స్కూల్‌నందు మంగళవారం పట్టణ సిఐ పి రమేష్ సైబర్ నేరాల నియంత్రణ, డ్రగ్స్, మత్తు పదార్ధాల గురించి విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ విద్యార్దులు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి తెలుసుకొని తమ కుటుంబ సభ్యులకు తెలియచేసి తగు జాగ్రత్తలు వహించే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్, మత్తుపదార్ధాల మత్తులో సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, వాటి దుష్పలితాల గురించి విద్యార్దులకు తెలియచేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాల గురించి విద్యార్దులకు తెలియచేశారు. విద్యార్దులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్దులతో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు షేక్ రహంతుల్లా, శివరామకృష్ణ పాల్గొన్నారు

## సంగంలో ఘనంగా మిల్క్‌డే వేడుకలు

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి, వడ్లమూడి సంగం



డెయిరీలో మంగళవారం నేషనల్ మిల్క్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంగం డెయిరీ ఉద్యోగులు సభ నిర్వహించి శ్వేత విప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాడిపరిశ్రమ రూపాంతరానికి కృత్రిమ మేథ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై వక్తలు ప్రసంగించారు. సంగం డెయిరీని డాక్టర్ కురియన్ సందర్శించి సంగం డెయిరీ అభివృద్ధికి జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ద్వారా అందించిన తోడ్పాటును గుర్తు చేశారు. సంగం చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ పెద్ది సాంబశివరావు మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు పాడి పశువుల పోషణను పరిశ్రమస్థాయికి తీసుకువెళ్ళిన ఘనత డాక్టర్ కురియన్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని సంగం డెయిరీలో విధిగా ఉపయోగించి పాల ఉత్పత్తిదారుల కు నేరుగా చెల్లింపులు జరిగేలా సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సంకల్పించారన్నారు. తొలుత కురియన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, డాక్టర్ కెవి ప్రసాద్, సందీప్, బిఎన్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌక డిపోల భర్తీకి నోటిఫికేషన్

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 97 చౌక డిపోలలో శాశ్వత ప్రాతిపదికన నియామకం చేపట్టేందుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఇన్‌ఛార్జి ఆర్డీవో కె.మధులత పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్ధులు దరఖాస్తులను సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయంలో డిసెంబర్ 4వతేదీ సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలన్నారు. డిసెంబర్ 9న వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష, డిసెంబర్ 11 న నియామకపత్రాలు, 16న అందజేస్తామని తెలియజేశారు. అమరావతి మండలంలో - 8, అచ్చంపేట-11, బెల్లంకొండ -13, క్రోసూరు-14, ముప్పాళ్ళ -5, నకరికల్లు - 16, పెదకూరపాడు-9, రాజుపాలెం-9, సత్తెనపల్లి మండలంలో -12 దుకాణాలకు నోటిఫికేషన్ ఇచ్చినట్లుగా తెలిపారు. పూర్తి వివరాలకు ఆయా మండల తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో పని వేళల్లో సంప్రదించాలన్నారు.

## క్రీడా పోటీలు యువతలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయి

**బాపట్ల,నవంబర్26,ప్రభాతవార్త:** యువతలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దటంలో క్రీడా పోటీలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్కూల్ గేమ్స్



ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా ఎస్‌జిఎఫ్ జెండాను కలెక్టర్ ఆవిష్కరించగా బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులు జిల్లాల వారీగా కవాతు నిర్వహించారు. క్రీడాకారులు నుంచి అతిదులు గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను కలెక్టర్, శాసనసన సభ్యులు పరిచయం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ బీచ్ వాలీబాల్ బంతిని కొట్టి క్రీడాకారులలో స్ఫూర్తినింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుధ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచుతాయన్నారు. యువత ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మీ నైపుణ్యాలను మెరుగులు దిద్దుకోవడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. టీంగా పనిచేయడానికి స్ఫూర్తి నింపుతాయన్నారు. ఈ పోటీలలో విజేతలైన వారు అంతరాష్ట్ర పోటీలలో బహుమతులు సాధించాలన్నారు. సముద్రతీరం వెంబడి మంచి ఏర్పాట్లతో పోటీలు నిర్వహించడం సంతోషదా యక మన్నారు. పోటీలలో పాల్గొనెందుకు వచ్చిన 13జిల్లాల క్రీడాకారులకు మంచి వసతి భోజనం కల్పించాలని అధికారులకు సూచించారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ పర్యాటక రంగంగా ప్రసిద్ది చెందిన సూర్యలంక బీచ్‌లో అంతర్ జిల్లాల పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు. అన్ని జిల్లాల క్రీడాకారులు బాపట్లకు వచ్చి బీచ్ వాలీబాల్ పోటీలలో పాల్గొనడం మంచి పరిణామం అన్నారు. సూర్యలంక పర్యాటక ప్రాంతంగా అభివృద్ది చెందుతోందన్నారు. సూర్యలంక బీచ్‌ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాద్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓపి గ్లోరియా, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి, 13జిల్లాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమెద దినోత్సవం

**బాపట్ల,నవంబర్26,ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమెద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటిక 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాబిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాయి పాలన నుంచి విముక్తి పొందిన తరువాత మన దేశ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు అనుగుణంగా వుండే విధంగా రచించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా



స్వామ్య లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా మనకు ఇది ఎంతో గర్వకారణమన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజా స్వేచ్ఛకు రక్షణకు లిఖిత పూర్వకంగా హక్కులు కల్పించబడ్డాయన్నరు. పార్లమెంటరీ ప్రజా స్వామ్య వ్యవస్థ ద్వారా అంతిమంగా ప్రజలే సార్వభౌములు అనే విధానం ప్రకటించిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర కీలకమైనదన్నారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ నేర నియంత్రణ పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో భాద్యతాయుతమైన సేవలు అందించాలని ఆయన తెలిపారు. అనంతరం రాజ్యాంగ పీఠకను చదివి వినిపించి రాజ్యాంగ బద్ధంగా నడవాలని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఓవి శ్రీనివాసరావు, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీనివాసరావు, శ్రీకాంత్‌లు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్‌లో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు

గుంటూరు విద్య,నవంబర్ 26,ప్రభాతవార్త : స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో గుంటూరు జిల్లా అధ్యక్షుడు మక్కెన ప్రభాకర్ మాదిగ, గుంటూరు నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షుడు బల్లారపు శ్యామ్, గుంటూరు వన్‌టౌన్ ఉపాధ్యక్షులు ఆరిముల్లా చెంచు, గుంటూరు టూ టౌన్ అధ్యక్షులు సురేష్‌మాదిగ తదితరులు కార్యక్రమంలో పాల్గొని భారత రాజ్యాంగ విశిష్టత, ప్రాధాన్యత, విలువలు, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ మనుగడ, అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949నవంబర్ 26న ఆమోదం పొందిందన్నారు. 2024నవంబర్ 26నాటికి భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75సంవత్సరాలుపూర్తి చేసుకుందన్నారు. 2015 నుంచి ప్రతి ఏడాది నవంబర్ 26న ఈ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దీనికి కారణం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125వ జయంతి సంవత్సరం ఆయన 125వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని నిర్ణయించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 2015ఏడాది నుంచి నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. రాజ్యాంగ ప్రయోజనాలు దళిత బడుగు పేద బలహీన వర్గాల ప్రజలకు మరింతగా చేరువ కావాల్సిన అవసరం ఉందని ఏసుబాబు మాదిగ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## తాడేపల్లి ఉండవల్లి మండల పరిషత్ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య,నవంబర్ 26,ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం సోమవారం గుంటూరు డిసిఐబీ హాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి పర్యావరణ సైన్స్ కాం గ్రెస్ 2024లో వెల్త్ ఫ్రమ్ వేస్ట్, పర్యావరణ కాలుష్యం, దాన్ని తగ్గించడానికి తీసుకోవాల్సన జాగ్రత్తలు అనే అంశాలపై



చిత్రలేఖన పోటీల్లో తాడేపల్లి మండలం జెడ్పిహెచ్‌ఎస్, ఉండవల్లి ఎంపిపి పాఠశాలలకు చెందిన విద్యార్థులు షేక్ సమీవూన్, పి.దేవరాజమణి, పి.రజని, కె.రాకేష్‌లు పాల్గొని విద్యాశాఖ నుంచి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా తెనాలి ఉప విద్యాశాఖ అధికారి జి.శాంతకుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగిపోయి మానవజాతి మనుగడకే ప్రమాదంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు విద్యార్థులను ప్రోత్సహిస్తూ మండలంలోని నులకపేట జెడ్పిహైస్కూల్, ఉండవల్లి ఎంపిపి పాఠశాల గైడ్ టీచర్‌గా వ్యవహరించిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు షేక్ షాహీద్ ఆలీని, ఉప విద్యాశాఖ అధికారి జి.శాంతకుమారి, మండల విద్యాశాఖ అధికారి డి.నాగేశ్వరరావు, గుంటూరు రేంజ్ ఉర్దూ డిఐ ఎం.డి.ఖాశీం, నులకపేట జెడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు బి.వనజకుమారి, ప్రధానోపాధ్యాయులు తోకల ఆంజనేయులు, అబ్దుల్ షాజీర్ ఉపాధ్యాయులు భారతీ రాజా అభినందనలు తెలియజేశారు.

## రాజ్యాంగం ప్రజలందరికీ పవిత్ర గ్రంథం లాంటిది

తెనాలి, నవంబరు 26 (ప్రభాతవార్త) : రాజ్యాంగం ప్రజలందరికీ పవిత్ర గ్రంథం లాంటిది. వివిధ మతాలు, వివిద జాతుల, వివిధ సంస్కృతుల సమ్మేళనం భారతదేశం అలాంటి దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించడం ఎంతో గొప్ప కార్యక్రమమని మండల అభివృద్ధి అధికారి దీప అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ 19747సంవత్సరంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ 1949వ సంవత్సరంలో రాజ్యాంగం దేశంలో పూర్తిగా అమలులోకి వచ్చిందన్నారు. మొదట్లో దీనిపై భిన్నా భిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ నేటికీ 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలంతా రాజ్యాంగాన్ని అనుసరించే జనజీవనం సాగిస్తూ ఉండటం రాజ్యాంగం యొక్క గొప్పతనం అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో మేధావి కనుకనే తను చదువుకున్న చదువుకు రాబోయే తరాలకు ఎలాంటి హక్కులు బాధ్యతలు ఉండాలి అనేది ఆ రోజునే ఆలోచన చేసి రాజ్యాంగాన్ని పొందుపరచడం జరిగిందన్నారు. అంత గొప్ప మహానుభావుల కలయికతో రచించిన రాజ్యాంగం అన్ని మతాలకు అన్ని కులాలకు అన్ని ప్రాంతాలకు పవిత్ర గ్రంథముగా విరాజిల్లుతూ నాయకులకు దిక్సూచిగా మారిందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుల బాటలో నడిచి రాష్ట్రాన్ని దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి ముందుకుసాగాలి

**చెరుకుపల్లి, నవంబరు 26, ప్రభాతవార్తః** చిన్నారులు పాఠశాల దశ నుంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించటంద్వారా భవిష్యత్‌లో ఉన్నత



శిఖరాలకు చేరుకోగలుగుతారని తహశీల్ధార్ సిహెచ్ పద్మావతి అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని బలుసులపాలెం పంచాయితీ అమ్మిరెడ్డిపాలెంలో నిర్వహించిన అమృత సరోవర్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ కొనగాల నాగమల్లేశ్వరి అధ్యక్షత వహించారు. భారత రాజ్యాంగం విశిష్టత, ప్రమాణాలు, ప్రజలకు కల్పించిన హక్కులు, ప్రాదేశిక సూత్రాల గురించి ఎస్ఐ అనిల్‌కుమార్ వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కొనగాల రవికిరణ్ సహాయసహకారాలతో గ్రామంలోని 40 మంది పాఠశాల విద్యార్థులకు పలకలు, పాడ్‌లు, జామెట్రీలు, నోట్ పుస్తకాలు, డిఆర్‌డిఎ పిడి ఎ పద్మావతి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాలను ఆహ్లాదకరమైన రీతిలో తీర్చిదిద్దు కునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృతసరోవర్‌పథకాన్ని గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిడి ఎవివి విజయ లక్ష్మీ తెలిపారు. అనంతరం గ్రామంలో రోడ్డు ప్రక్కన చెరువుకట్టలపై మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎపిడి సువార్త, పంచాయితీ కార్యదర్శి జానకీ రామయ్య, టిడిపి నాయకులు మల్లాది రామకృష్ణ, ఎంఆర్‌కె మూర్తి, దివి రాం బాబు, మొగలిపువ్వు అంకమ్మరావు, కాటూరి వెంకటేశ్వరరావు, ఎస్‌కె మస్తాన్‌వలి, గంజరబోయిన లక్ష్మారెడ్డి, గ్రామస్థులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం మనకెంతో గర్వకారణం

### -మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, నవంబరు 26 (ప్రభాతవార్త) :** భారతీయుల సుదీర్ఘ ప్రయోజనాల సాధనకు దోహదమైన మన రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు నెలవైన రాజ్యాంగం మనకెంతో గర్వకారణమని మాజీ ఎమ్మెల్యే వైసిపి



నియోజకవర్గ కన్వీనర్ అన్నాబత్తుని శివకుమార్ బిఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే శివకుమార్, వైసిపి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విలువలతో కూడినటువంటి రాజ్యాంగం అందించిన సౌకర్యాలు సదుపాయాలను దేశ పౌరులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు అక్కిదాసు కిరణ్‌కుమార్, జైభీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కఠెవరపు దేవయ్యలు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవించాలని, రాజ్యాంగానికి తూట్లు పోడవకుండా రాజ్యాంగం సక్రమ పద్ధతిలో అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్ యాతాటి అనిల్, కో ఆప్షన్ సభ్యులు బి.శ్రీనివాసరావు, నాయకులు మద్దాలి శేషాచలం, గోల్డ్ రహీమా, కె.దేవానంద్, కాకి దేవసహాయం, కొమ్ము రాయల్, కొడాలి క్రాంతి, కఠారి హరీష్, సాంబశివరావు, కనపర్తి అనిల్, పెదలంక వెంకటేశ్వరరావు, కాళిదాసు సత్యనారాయణ, కాళిదాసు వెంకటేశ్వరరావు, పిల్లి వీరయ్య, ఏ.సీమోను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వామివారికి తులసీదళార్చన

**తెనాలి, నవంబరు 26 (ప్రభాతవార్త) :** స్థానిక గంగానమ్మపేటలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధానంలో కార్తీక మాసం ప్రాధాన్యతా క్రమంలో ఏకాదశి శుభఘడియలలో లక్ష తులసీదళార్చన స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తులసీదళార్చనలో పాల్గొని భక్తి శ్రద్దలతో స్వామివారి



సేవలో తరలించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో విలసిల్లారని, లోక క్షేమం కొరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం దీపోత్సవ సేవలను నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు. వేదాంతం మాధవ్‌కుమార్, తమిరిస రఘు ఆధ్వర్యంలో అర్చక బృందం వైదిక కార్యక్రమాలను ఆగమోక్తంగా నిర్వహించగా ఆలయ ఈవో ఎన్‌విఎన్ మల్లేశ్వరి ట్రస్టీలు ఎస్.బి.శివ, కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బెల్లంకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రమైన బెల్లంకొండలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అంబేద్కర్ చిత్రపటానికి అధికారులు, విద్యాసంస్థల నిర్వాహకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందించారని వక్తలు తెలియజేశారు. 1947 ఆగస్టు 29న రాజ్యాంగ రచనాసంఘం ఏర్పడిందన్నారు. 395 అధికరణలతో ఎనిమిది షెడ్యూళ్ళతో 1949 నవంబర్ 26న పార్లమెంట్ ఆమోదించిందని తెలియజేశారు.

## మండలంలో కరెంటు కోతలు

**పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెదకూరపాడులో బుధవారం 12 గంటల పాటు విద్యుత్ కోతను అధికారులు విధించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రామకృష్ణ తెలియజేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో సమస్యలను పరిశీలించి నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయన్నారు. మండల ప్రజలు అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

**రాజుపాలెం, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలోని కొండమోడు విద్యార్ధి కళాశాల నందు మంగళవారం దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఏరియా కోఆర్డినేటర్ జి.కోటిరత్నం, డిబిఆర్‌సి కోఆర్డినేటర్ మాట్లాడుతూ పౌరులందరికీ సమాజంలో సాంఘిక, ఆర్ధిక,




రాజకీయ న్యాయాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. జాతీయ సమైక్యతను రక్షించుకోవాలన్నారు. అంబేద్కర్ విగ్రహానికి ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ వినయ్‌లక్ష్మి, డైరెక్టర్ ఎం.సురేష్‌కుమార్, అధ్యాపకులు రాము, ప్రదీప్, విద్యార్ధులు పాల్గొన్నారు.

## లింగంగుంట్ల గ్రామంలో రైతులకు శిక్షణ

**పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నరసరావుపేట వ్యవసాయ అధికారి పల్లపోతు ప్రవీణ్ రైతులకు శిక్షణ ఇచ్చారు. భూసారం తగ్గడం, వాతావరణ కాలుష్యం పెరగడం వంటివి విచక్షణారహితంగా



రసాయనిక ఎరువుల వినియోగం వలన వస్తాయని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. పురుగుమందుల అవశేషాలు లేని ఉత్పత్తులను పండించాలన్నారు. కార్యక్రమంలో ఏవో ఐ.శాంతి, శశికిరణ్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## నరిశేటి లక్ష్మినరసమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** నరిశేటి లక్ష్మినరసమ్మ 7వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సిపిఐ నాయకులు నరిశేటి గురవయ్య సతీమణి వర్ధంతి సందర్భంగా వడ్డపల్లి కుమ్మరిపాలెం కాలనీలో మొల్లమాంబ వృద్ధాశ్రమంలో



అన్నదానం జరిగింది. ఏఐటియుసి నాయకులు కంభాల శ్రీనివాస్, నరిశేటి తాండవకృష్ణలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషమన్నారు. వృద్ధులకు, పేద ప్రజలకు, అనాథలకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.భీమేశ్వరరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఐక్యమత్యంతో జీవించడానికి రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ హక్కు కల్పించింది : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,నవంబర్26,ప్రభాతవార్త:** ప్రజలంతా ఐక్యమత్యంతో జీవించడానికి రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ హక్కు కల్పించిందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు.పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు.జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్,వివిధ శాఖల జిల్లా అధికారులు నివాళులర్పించారు.దేశంలోని భిన్న కులాలు,మతాలు,రాజకీయ అసమానతలను తొలగించి ఐక్యతతో జీవించడానిక రాజ్యాగం అవకాశం కల్పించిందన్నారు.భారత దేశంలో జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిందన్నారు.విదేశీయులకు సైతం స్వేచ్ఛగా మన దేశంలో జీవించడానికి అవకాశాలు ఇచ్చిందన్నారు.హక్కులు ఉల్లంఘన జరిగితే వాటిని సాధించుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.దేశానికి ప్రభుత్వ వ్యవస్థ శరీరం లాంటిది అయితే రాజ్యాంగం ఆత్మ లాంటిదని ఆయన వర్ణించారు.అనగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కొరకు ఎస్టీ,ఎస్సీ,బిసి,మహిళా,హిజ్రాలకు కమిషన్‌లు సవర్ధంగా పనిచేస్తున్నాయన్నారు.అంటరానితనం నిర్మూలనకు రాజ్యాంగం ఒ గోప్ప ఆయుధంలా నిలిచిందన్నారు.సమాజంలో అత్యంత వెనుకబడిన వారిగా గుర్తించిన ఎస్సీ,ఎస్టీ,బిసిలకు అన్నింటిలోనూ రిజర్వేషన్లు కల్పించిందన్నారు.ఓబిసిలకు ఘనత భారత రాజ్యాంగానికి దక్కిందన్నారు.ప్రజలు సుభిక్షంగా జీవించడానికి రాజ్యాంగం అనేక హక్కులు కల్పించినట్లు జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు.ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం అనేక చట్టాలను రూపొందించిన విషయాలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డివో పి గ్లోరియా,జిల్లా అధికారులు,ఎస్సీ సంఘం నాయకులు,చారువాక,కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులతో సంయుక్త కలెక్టర్ ముఖాముఖి

**గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 26,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా కాకుమాను మండలం చినలింగాయపాలెం రైతు సేవా కేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ సందర్శించి రైతులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కనీస మద్దతు ధర,ధాన్యం సేకరణ ప్రక్రియపై సమాచారం తీసుకున్నారు.ధాన్యం తేమ శాతం,ఇతర నాణ్యతా ప్రమాణాలను దగ్గరుండి పర్యవేక్షించారు. మండలంలోని వరి,ఇతర కాలానుగుణ పంటల సాగు వివరాలు గురించి తెలుసుకున్నారు. చినలింగాయపాలెం గ్రామానికి చెందిన బండారుపల్లి మదుసూదన్‌రావు, పార్వతి,స్రవంతి, హేమంత్‌కుమార్ రైతుల వద్ద నుండి 300క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగోలుచేసి ఎఫ్‌టిఓ కూడా రైతులకు అందజేయడం జరిగింది.జిల్లాలోని రైతులందరూ వారి యొక్క ధాన్యం ప్రభుత్వం వారు నిర్ణయించిన కనీస మద్దతు ధరకి విక్రయించుకొని లబ్ది పొందాలని రైతులెవరూ దళారులను ఆశ్రయించి ధాన్యాన్ని తక్కువ ధరకే విక్రయించుకొని నష్టపోవద్దని సూచించారు.



# భారత రాజ్యాంగం ప్రజలకు రక్ష

గుంటూరు విద్య, నవంబర్ 26,ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత దేశ ప్రజల మౌలిక సదుపాయాలు దృష్టిలో ఉంచుకొని అనేక అధికారాల రూపకల్పనలో తనవంతు దేశానికి సేవ చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని భీమ్ భారత్‌రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొంది నేటిని 75ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా రాజ్యాంగాన్ని రక్షించుకుందాం,సామాజిక న్యాయాన్ని సాదిద్దాం అనే నినాదంతో స్థానిక శంకర్‌విలాస్ సెంటర్‌నుండి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు దళిత బహుజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.రాజ్యాంగం ప్రకారం పాలన సాగుతున్నట్లు పాలకులుచెబుతున్నా అంతర్గతంగా మనుస్మృతి మైకంలోనే దేశం నలిగిపోతుందని పాగళ్ళ ప్రకాష్ ఆవేదన వ్యక్తంచేశారు.ర్యాలీ అనంతరం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కన్వీనర్ సాదు మాల్యాద్రి,బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జి.ఆర్.భగత్‌సింగ్,పిడిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.సుధాకర్,ప్రముఖన్యాయవాది పలుకూరి ప్రసాద్,బహుజన సమాజ్ పార్టీ మహిళా నాయకురాలు పి.మణికుమారి,ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు,ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య,చర్మకారుల వృత్తి సంఘం జిల్లా నాయకులు మిగడి జాన్‌బాబు,భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేం ద్రప్రసాద్,బోరుగడ్డ విల్సన్‌రాజ్,మేళం థామస్ తదితరులు ర్యాలీలోపాల్గొన్నారు.

# ప్రజల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**బాపట్ల,నవంబర్26,ప్రభాతవార్త:** ప్రజల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.మంగళవారం పిజిఆర్ఎస్‌పై అన్ని జిల్లాలల కలెక్టర్లతో రాజధాని నుంచి సిసిఎసల్ ఏ కమిషనర్ జయలక్ష్మీ వీక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు సమర్పించిన తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.రీ సర్వే సాగుతోందని తద్వారా వచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తున్నామన్నారు.నిషేదిత భూముల జాబితా నుంచి తొలగించిన భూమల వివరాలను పున:పరిశీలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సిసిఎల్ఏ కమీషనర్ జయలక్ష్మీ ఆదేశించారు.రీ సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు.నీటి తీరువా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా సిపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలకు 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు


**కర్లపాలెం,నవంబర్26,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేకమైన గ్రామ సభలో పాల్గొని రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిటిసి సభ్యులు, మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను మరియు సమానత్వాన్ని కల్పిస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సారద్యంలో రూపొందిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనది అని తెలియజేశారు.1950 నవంబర్ 26వ తేదిన భారత రాజ్యాంగం ఆమోదించబడిన సందర్భంగా దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకోవటం సంతోషదాయకం అని తెలియజేశరాఉ.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుచుకుంటూ భారత దేశ అభివృద్ధికి సహకరించాలని కోరారు.అంతిమంగా గ్రామ ప్రజలకు రాజ్యాంగం దినోత్సవ శుభాకాంఓలు తెలియజేసి గ్రామస్తులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జోహార్లు అర్పించారు.కార్యక్రమంలో సెక్రటరీ పి వేంకటేశ్వరరావు,గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు,టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న,గరిగంటి శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రక్తదానం గొప్ప పరోపకారం

## -సిజిఎస్టీ కమీషనర సాధు నరసింహారెడ్డి

**గుంటూరు విద్య,నవంబర్ 26,ప్రభాతవార్త :** రక్తదానం చేయడం గొప్ప పరోపకారం,స్వయం సేవకమని కేంద్ర జీఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు.స్థానిక కన్నావారితోటలోని జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీఎస్టీ అధికారులు మరియు సిబ్బంది రక్తదానం చేశారు.శిబిరంలో కమీషనర్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం అనేది చాలా ముఖ్యమైన విరాళంగా పేర్కొన్నారు.ఒక బ్లడ్ డ్రైవ్ ముగ్గురు గ్రహీతలకు సహాయపడగలదని చెబుతూ..రక్తం ఇవ్వడం వల్ల బలం తగ్గుతుందనేది కేవలం అపోహ మాత్రమే అని నరసింహారెడ్డి స్పష్టంచేశారు.రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటైన కార్యక్రమంలో డాక్టర్ ఎం.భాస్కరరావు,జిఎస్టీ జాయింట్ కమీషనర్ బి.లక్ష్మీనారాయణ,అసిస్టెంట్ కమీషనర్ బి.రవికుమార్,సూపరింటెండెంట్లు చీదేళ్ళ ఈశ్వరరావు,గాదె శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలి: ఎమ్మెల్యే జూలకంటి

కారంపూడి, నవంబరు 26 ప్రభాతవార్త: విద్యార్థులు క్రీడల్లో ఉన్నత శిఖరాలకు ఎదిగి పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయస్థాయి అండర్-14 ఖోఖో పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. మూడు రోజులపాటు కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖోఖో పోటీలు జరగడం ఆనందించదగ్గ విషయమన్నారు. 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు పాల్గొని జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన బాలబాలికలను అభినందించారు. బాలుర విభాగంలో ఎం.చెన్నకేశవ (గుంటూరు), డి.అఖిల్ (గుంటూరు), యు.మనోహర్ (గుంటూరు) ఎ.శ్రీనివాసరావు (ప్రకాశం), కె.ధనుష్ (చిత్తూరు), ఆర్.తరుణ్ (విశాఖ), ఆర్.బాలాజీ (కర్నూలు), డి.యుగంధర్ (విశాఖ), ఇ.ఉమా అజయ్‌కుమార్ (తూర్పు గోదావరి), బి.రాఘవ (కడప), బి.వినయ్‌కుమార్ (చిత్తూరు)లు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో సీహెచ్ అమృత (చిత్తూరు), జి.లక్ష్మి (చిత్తూరు), జేఎస్ ధనుశ్రీ (చిత్తూరు), డి.మీనా (శ్రీకాకుళం), ఎం.హారిక (శ్రీకాకుళం), ఆర్.శృతిక (విశాఖ), ఎం.ధనలక్ష్మి (విశాఖ), జి.హారిక (కడప), సీహెచ్ అనిత (అనంతపురం), ఎం.వర్షిణిరెడ్డి (ప్రకాశం), ఎస్‌కే గౌస్ ఉన్నిసా (నెల్లూరు), వై.హర్షిత (గుంటూరు)లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నేతలు పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్‌యాదవ్, కటికల బాలకృష్ణ, బి.బాలునాయక్, ఎస్పీఆర్ కృష్ణ, జనసేన నియోజకవర్గ కన్వీనరు బూసా రామాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు కేసానుపల్లి కృష్ణబాబు, ఎంఈఓ రవికుమార్, జిల్లా ఎస్టీఎఫ్ఐ కార్యదర్శి సురేష్, టోర్నమెంటు అబ్జర్వర్ పట్టాభిరామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి స్వర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.



# టీచ్ టూల్‌పై సమావేశం

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** స్థానిక విద్యావనరుల కేంద్రంలో మంగళవారం టీచ్ టూల్, టిపిడి మేథ్స్ కోర్సులకు సంబంధించిన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోర్సు స్టేట్ కోఆర్డినేటర్ తోట వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి అబ్జర్వర్ చేసిన అబ్జర్వేషన్స్ సంఖ్య, చేయవలసిన సంఖ్యలు తెలుసుకొని అన్ని పూర్తి చేసిన వారిని అభినందించారు. పూర్తి చేయనివారిని ఈ నెలాఖరులోపు చేయాలని సూచించారు. ఏ విధంగా చేయాలో కూడా తెలిపారు. జఠిలమైన టెక్నికల్ సమస్యలను తెలిపారు. టిపిడి కోర్సు పూర్తి చేసిన వారిని అభినందించారు. కోర్సు పూర్తి చేయనివారు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కూటమి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాణం, రచనా కాలం, అంబేద్కర్ యొక్క జీవిత విశేషాలను చక్కాగా వివరించారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాంబశివరావు, తోట ప్రసాద్, షేక్ బాజిసాహెబ్, తోటకూర నరేష్, అహ్మద్‌ఖాన్, మగ్బుల్‌బేగ్, జనసేన నాయకులు యన్నం నాయుడు షేక్‌కరీముల్లా, లాడెన్, జానీబాషా, తదితరులు పాల్గొన్నారు.ఆరె వరప్రసాద్ తదితరులున్నారు.



# మనువాదుల ప్రయత్నాలను తిప్పి కొట్టాలి

## -పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తూమాటి

పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగమైన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు ప్రతి ఒక్కరిపై ఉందని పౌరహక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు అన్నారు. పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారావు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రజా స్వామ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.కొందరు మనువాదులు భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ మనువాద రాజ్యాంగాన్ని తెరపైకి తెచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అంబేద్కర్ వాదులు కలిసికట్టుగా ఉండి మనువాదుల దుశ్చర్యలను నిరంతరం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జిఎస్ రాయెల్, బీసి హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు ఆకురాతి మురళీకృష్ణ,కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా నాయకుడు తోడేటి శ్రీనివాస్, గుడిసెవాసుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొలగాని వెంకటేశ్వర్లు,మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది తూమాటిరమేష్‌బాబు, అంబేద్కర్ వాదులు షేక్ సుబాని, విజయ్‌కుమార్,మూకిరి సునీల్, తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా రోడ్లు నిర్మాణం

**తెనాలి, నవంబరు 26 (ప్రభాతవార్త) :** తెనాలి నుండి గుంటూరు, విజయవాడకు నాలుగు లైన్ల రోడ్లు మంజూరు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఇష్టాను రీతిగా పాలన సాగించి రాష్ట్రంలో అరాచకం అంటే ఏమిటో చూపించిందని గణేష్‌యూత్ అధ్యక్షులు వీరవల్లి మురళి అన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం 20సంవత్సరాలు వెనకకు వెళ్ళిందని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాబోయే తరానికి అప్పును మిగిల్చి వెళ్ళారని అన్నారు. ఆ ప్రభుత్వంలో నాయకులు మంత్రులు తమ స్వలాభమే ధ్యేయంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని అక్రమ కేసులు, అక్రమ నిర్మాణాలు, ఇసుక త్రవ్వకాలు ప్రతి దానిలో అవినీతితో పాలన సాగించారని దుయ్యబట్టారు. రాష్ట్ర మొత్తం మీద ఏ ఒక్క ప్రాంతం కూడా అభివృద్ధికి నోచుకోక విద్యార్థులకు చదువుకునేందుకు పరిస్థితులు అనుకూలంగా లేకుండా చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి అదేమంటే చిల్లర డబ్బులు వివిధ పథకాల ద్వారా వారి ఖాతాలో జమ చేసి ఏతులు దులుపుకున్నారన్నారు. పరిపాలనంటే ఏమిటో తెలియకుండా అవగాహన లేకుండా ఏకపక్షంగా కలకాలం తామే ఉంటామని విర్రవీగిన గత ప్రభుత్వ నాయకులకు రాష్ట్ర ప్రజలు సరైన రీతిలో గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేసుకుంటూ అభివృద్ధి వైపు అడుగుల వేస్తుందన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా తెనాలి నుండి గుంటూరుకు, విజయవాడకు వెళ్ళే రోడ్లను అభివృద్ధి చేసి పనులను శరవేగంగా జరిపేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో ప్రజలంతా చుస్తూనే ఉన్నారన్నారు. ఈ రోడ్ల ద్వారా నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుండటంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్లు మరమ్మత్తులకు కూడా నోచుకోకుండా ప్రయాణం నరకప్రాయంగా ఉందన్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితర మంత్రి వర్గ సభ్యులు సహకారంతోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమయ్యాయన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్దిని సాగిస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, పరిశ్రమలు, పోలవరం నిర్మాణం, అమరావతి నిర్మాణం ఇవే కాకుండా ఎన్నికల మ్యానిపెస్టోలు పొందుపరిచిన పథకాలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు నాయకులు నిరంతరం శ్రమిస్తూనే ఉంటారన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్యాన్‌రాజ్‌పాల్ మాట్లాడుతూ రాజ్యాంగం అమలోల్కి వచ్చి 75 సంవత్సరాలు అవుతుందన్నారు. రాజ్యాంగపరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కొరకు దేశం మొత్తం జూడో యాత్రను నిర్వహించారన్నారు. న్యాయవ్యవస్థ అందరికీ సమాన అవకాశాలను కల్పిస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాచర్లలో రాజ్యాంగ అమలు దినోత్సవ వేడుకలు

**మాచర్ల, నవంబరు 26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. రాజ్యాంగ పీఠిక, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులు, విధుల గురించి వివరించారు. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను కల్పిస్తూ రాజ్యాంగం రూపుదిద్దుకుందన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో కృషి చేసిన మహనీయులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన

**మంగళగిరి,నవంబర్ 26,ప్రభాతవార్త :** ఆధునిక సాంకేతక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ జి.సత్యస్వరూపిణి అన్నారు.మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డులోని రాయల్ బంకెట్స్ హాల్లో మంగళవారం సాయంత్రం ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ఎం సత్య స్వరూపిణి మాట్లాడుతూ పెద్ద నోట్లు రద్దు తర్వాత డిజిటల్ బ్యాంకింగ్ సర్వీస్ పెరగడంతో సైబర్ నేరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు.గుంటూరు సైబర్ సెల్ అధికారి కిషోర్ మాట్లాడుతూ అత్యాశతో ఈజీగా డబ్బు సంపాదించాలని ఆలోచనలో ఉన్న వారిని సైబర్ క్రైమ్ వారు ఎంచుకుంటారన్నారు.ఎక్కువగా గుజరాత్,రాజస్థాన్ రాష్ట్రాలకు చెందినవారు ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు.రాత్రి 11గంటల తర్వాత కాల్స్ వస్తాయని అవి వచ్చినప్పుడు వాటిని జాగ్రత్తగా చూసి ఫోన్ లిఫ్ట్ చేయాలన్నారు.ఈ బాధితులు సంఘటన జరిగిన 24గంటల్లోపు 1930కు కాల్ చేయాలని తెలిపారు.ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఎన్ ప్రభాకర్,బ్రాంచ్ మేనేజర్లు వి.కోటేశ్వరరావు, సిహెచ్ఎల్ఎన్‌బి రాజనేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం భవన నిర్మాణాల నిబంధనలపై పునరాలోచన చేసుకోవాలి : ఎల్‌టిపి ఇంజనీర్స్ అసోసియేషన్

**నరసరావుపేట టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త :** ప్రభుత్వం భవన నిర్మాణాల నిబంధనలపై పునరాలోచన చేసుకోవాలని ఎల్‌టిపి ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాయిడి బ్రహ్మయ్య, కొమ్మసాని కమలాకర్‌రెడ్డి, బొందిలి శ్రీనివాససింగ్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 31 నుండి కొత్త నిబంధనలు అమల్లోకి రావడం, అనుమతులు సులభతరం చేశామని ప్రభుత్వం చెప్పడం ఆహ్వానిస్తున్నామన్నారు. అయితే ఎవరైతే అనుమతులు తీసుకొని ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అంతేగాని ప్లాన్ ఇచ్చిన ఇంజనీర్లపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడం దారుణంగా ఉందన్నారు. ఇంజనీర్లపై కేసులు, లైసెన్స్ రద్దు అనే అంశాలను పునరాలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నాయకులు రాయిడి బ్రహ్మయ్య, కొమ్మసాని కమలాకర్‌రెడ్డి, బొందిలి శ్రీనివాససింగ్, జి.పి.రంగయ్య, ఎం.ఆంజనేయులు, అబ్దుల్ కరీమ్, అనీల్‌కుమార్‌లు కోరారు.



# రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారు : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**రొంపిచర్ల, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగంపై ఎంతమాత్రం విశ్వాసం, గౌరవం లేని కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు దారుణంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం పౌరుల స్వేచ్ఛను హరిస్తుందన్నారు. అక్రమంగా, అన్యాయంగా అమాయకులను జైలుకు తరలించి చిత్రహింసలు పెట్టడం దారుణమన్నారు. ప్రపంచంలోనే గొప్పదైన రాజ్యాంగం ఇచ్చిన విలువలను, స్వేచ్ఛను, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైకాపా పార్టీ అంబేద్కర్ ఆశయసాధన కొరకు కృషి చేస్తుందని, రాజ్యాంగ పరిరక్షణకు ముందుకుపోతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, పడాల శివారెడ్డి, సుజాతపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పొలం పిలుస్తోంది

**నకరికల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త :** మండలంలోని గుండ్లపల్లి, బాలాజీనగర్‌తండాలలో మంగళవారం వ్యవసాయ అధికారి కే.దేవదాసు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.దేవదాసు మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి పొలాలు కోతకు సిద్ధంగా ఉన్నాయన్నారు. హార్వెస్టర్‌చే వరికోత చేయించాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పొలాలలో నీటికి పొర కాలువలను ఏర్పాటు చేసుకొని బయటకు పంపించి వరి పొలాలను ఆరబెట్టాలన్నారు. ఖరీఫ్ 2024-25 సంవత్సరానికి గాను ప్రభుత్వ వరి మద్దతు ధర క్వింటాకు రూ.2320లు గా ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రసన్నకుమార్, సంధ్యారాణి, సర్పంచ్ మునిసింగ్‌నాయక్, ఉప సర్పంచ్ మోషే, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పంచగవ్య ఆయుర్వేద సర్టిఫికెట్ అందుకున్న వెంకటేశ్వర్లు

**నరసరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త :** పంచగవ్య ఆయుర్వేద సర్టిఫికెట్‌ను పట్టణానికి చెందిన గంగనగుంట వెంకటేశ్వర్లు అందుకున్నారు. పంచగవ్య డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన 12వ కాన్ఫరెన్స్‌లో అవార్డును వెంకటేశ్వర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 36 ఏళ్ళుగా అల్లోపతి, ఆయుర్వేదం, పంచగవ్య వైద్యసేవలు, ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు డాక్టర్ గంగనగుంట వెంకటేశ్వర్లు తెలియజేశారు. తమకు సహకారం అందిస్తున్న సన్నిహితులకు ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు (జి.వి.కె.నాయుడు) కృతజ్ఞతలు తెలియజేశారు.



## జాతీయ రాజకీయాల్లో కీలకమలుపు..మహారాష్ట్రలో మహాయుతి గెలుపు

గుంటూరు కల్చరల్,నవంబర్ 26,ప్రభాతవార్త : జమిలి ఎన్నికలపై చర్చల నేపథ్యంలో మహారాష్ట్రలో మహాయుతి ఫ్రంట్ గెలుపు జాతీయ రాజకీయాల్లో కీలకమలుపు కానున్నదనేది వాస్తవమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహారాష్ట్ర,జార్ఖండ్ ఎన్నికల ఫలితాలపై జరిగిన విశ్లేషణ కార్యక్రమంలో మాట్లాడిన విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో రెండు రాష్ట్రాల ఎన్నిలక ఫలితాలు - పార్టీలకు గుణపాఠం అంశంపై విశ్లేషణ జరిగింది.సీనియర్ అధ్యాపకుడు సి.సుబ్బారెడ్డి,విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య,ముప్పాళ్ళ ప్రసాదరావు,సదాశివం తదితరులు ప్రసంగించారు.

